క్లుప్తంగా

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

● వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరు రవిబాబు

ఒంగోలు సిటీ: ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులందరికీ వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరు రవిబాబు మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులంతా ఏసుక్రీస్తు చూపిన మార్గంలో పయనిస్తూ ప్రపంచ శాంతి కోసం ప్రార్థించడం గొప్ప విషయమని అన్నారు. క్రిస్టియన్లంతా ఆనందోత్సాహాలతో క్రిస్మస్ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

బొట్ల సుబ్బారావుకు సన్మానం



బొట్ల సుబ్బారావును సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


ఒంగోలు సిటీ: వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన బొట్ల సుబ్బారావును స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం పలువురు నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని బీసీ సమస్యలపై సత్వరమే స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకునేందుకు కృషి చేయాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సన్మానించిన వారిలో వైఎస్సార్ సీపీ నాయకులు నుసుం అశోక్‌రెడ్డి, కె.కోటి యాదవ్, జి.వెంకటేశ్వర్లు, బొద్దు కృష్ణ, తిరుమల రెడ్డి, రామకృష్ణ, నాగార్జున, పాల్గొన్నారు.

అమరవీరుల ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ఒంగోలు మెట్రో: ఆప్ కి ఆవాజ్ ప్రచురించిన అమరవీరుల ప్రత్యేక సంచికను మంగళవారం స్థానిక దోస్తీ ఫౌండేషన్ కార్యాలయంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ ఆవిష్కరించారు. ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏ సాలర్, మైనారిటీ నాయకుడు షేక్ జానీబాషా పాల్గొన్నారు.

పాత మార్కెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్





ఒంగోలు క్లాపేటలో క్రీస్తు జననం సెట్టింగ్



తూర్పుక్రిస్టియన్‌పాలెం వద్ద ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్



విద్యుత్ దీపాలంకరణలో కలెక్టర్ బంగ్లా ఎదురు రోడ్డు



క్రిస్మస్ ట్రీలు



క్రిస్మస్ స్టార్లతో కబాడీపాలెం వీధులు

క్రిస్మస్ వెలుగులు

క్రిస్మస్ వేడుకలను నేడు ఘనంగా జరుపుకునేందుకు ఒంగోలు నగరం సిద్ధమైంది. వాడవాడలా విద్యుత్ దీపాలంకరణలతో చర్చిలు, క్రైస్తవుల నివాసాలు వెలుగులు విరజిమ్ముతున్నాయి. పలు చర్చిలలో ప్రత్యేకంగా సెట్టింగులు ఏర్పాటు చేశారు. క్రిస్మస్ ట్రీలు, క్రిస్మస్ తాతల బొమ్మలు, స్టార్లతో తీర్చిదిద్దిన విద్యుత్ దీపాల అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే నెల రోజులుగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. క్రీస్తు రాకను స్వాగతిస్తూ నేడు క్రిస్మస్ పండుగను వైభవంగా జరుపుకునేందుకు క్రైస్తవులంతా సన్నద్ధమయ్యారు.

– సాక్షి, ఒంగోలు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



కొత్తపట్నం ఎస్ఆర్ స్కూల్లో చిన్నారుల ప్రదర్శనలు



చీమకుర్తిలో దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేస్తున్న మాధవరావు



మద్దిపాడు ఎంఈఓ కార్యాలయంలో సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంఈఓలు

మద్దిపాడు: సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఈఓలు ఎంవీఆర్ ఆంజనేయులు, మెడబలిమి శ్రీనివాసరావు పాల్గొని కేక్ కట్ చేశారు. సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

సంతనూతలపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో...

సంతనూతలపాడు: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ సీహెచ్ శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ బి.జనార్దన్ ఆధ్వర్యంలో ప్రార్థన చేశారు. సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నంలో...

కొత్తపట్నం: క్రీస్తు ప్రవచనాలు అందరికీ ఆదర్శనీయమని కొత్తపట్నంలోని ఎస్ఆర్ స్కూల్ కరస్పాండెంట్ ములకా రామిరెడ్డి అన్నారు. స్కూల్లో మంగళవారం నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ...

చీమకుర్తి: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంగళవారం చీమకుర్తిలో అభయ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు మద్దాళి మాధవరావు చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాధవరావు, మెప్మా సిబ్బంది ఆలూరి చిరంజీవి, స్థానికులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తనిఖీ



బీఎల్ఓల రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అబ్జర్వర్ సూర్యకుమారి

మద్దిపాడు: ముసాయిదా ఓటర్ల జాబితా తయారీకి బీఎల్ఓలు తీసుకుంటున్న చర్యలను జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ డబ్ల్యూడీసీడబ్ల్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏ సూర్యకుమారి మంగళవారం మద్దిపాడులోని తహసీల్దార్ కార్యాలయంలో పరిశీలించారు. బీఎల్వోలు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బీఎల్ఓల రికార్డులు పరిశీలించి మైగ్రేషన్ డెత్‌లను ఓటర్ల జాబితా నుంచి ఏ విధంగా తొలగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. బీఎల్ఓల రికార్డులు పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సమీపంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించి అక్కడి చిన్నారులు, గర్భిణులకు అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. చిన్నారులకు పోషకాహారం క్రమం తప్పకుండా అందేలా చూసుకోవాలని సీడీపీఓను ఆదేశించారు. ఆమె వెంట సంతనూతలపాడు నియోజకవర్గ ఎస్వో వరకుమార్, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ సృజన్‌కుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్, సీడీపీఓ పి.ఇవాంజిలిన్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైవీ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైవీ సుబ్బారెడ్డి, నాయకులు

చీమకుర్తి: మండలంలోని చండ్రపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు చిలిపి శ్రీనివాసరెడ్డి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా ఒంగోలులోని ఆయన నివాసంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఒంగోలు ఇన్‌చార్జి చుండూరు రవిబాబు, నాయకులు పాల్గొన్నారు.

27న పోలీసు విశ్రాంత అధికారుల సమావేశం

ఒంగోలు టౌన్: జిల్లా పోలీసు కళ్యాణ మండపంలో ఈ నెల 27న ఆంధ్రప్రదేశ్ విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు జిలకర రామమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం అనంతరం సీనియర్ సభ్యులకు ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా సన్మానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా విజయవంతం చేయాలని కోరారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి



గురవారెడ్డిపాలెంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న తహసీల్దార్ ఆదిలక్ష్మి

సంతనూతలపాడు: భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సంతనూతలపాడు తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి తెలిపారు. మండలంలోని గురవారెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. భూ సమస్యలపై రైతుల నుంచి వచ్చిన 8 అర్జీలను స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.రామ్‌తేజ, వీఆర్వో పి.రామాంజనేయులు, సర్వేయర్ శివమోహన్, తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు మండలంలో 18 అర్జీలు...

మద్దిపాడు: మండలంలోని నేలటూరు, నేలటూరివారిపాలెం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 18 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ సృజన్ కుమార్ తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ అజయ్ కుమార్‌రెడ్డి, ఆర్ఐ రమణయ్య, వీఆర్వో, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు కలెక్టర్ అభినందనలు



జిల్లా జట్టును అభినందిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు వన్‌టౌన్: జోన్–3 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన ప్రకాశం జిల్లా జట్టును కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం కలెక్టరేట్‌లో అభినందించారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల క్రికెట్ జట్లకు బుజబుజ నెల్లూరులోని క్రికెట్ మైదానంలో ఈ నెల 19, 20 తేదీల్లో పోటీలు జరగ్గా, ప్రకాశం జట్టు గెలుపొందింది. గుంటూరు జట్టు రన్నర్‌గా నిలిచింది. ప్రకాశం జిల్లా జట్టు సభ్యులు మాట్లాడుతూ తమను అన్ని విధాలుగా ప్రోత్సహించిన కలెక్టర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా స్పోర్ట్స్ ఫెడరేషన్ కార్యదర్శి తిరుమలసాయికి ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా ఈశ్వరీ మహాదేవి ఆరాధన

ఒంగోలు మెట్రో: స్థానిక కర్నూలు రోడ్డులోని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం జగన్మాత శ్రీశ్రీశ్రీ ఈశ్వరీ మహాదేవి అమ్మవారి ఆరాధన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజ చేశారు. అనంతరం అమ్మవారి హోమ క్రతువు, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

భగవద్గీతతో లోకజ్ఞానం



వజ్జిరెడ్డిపాలెంలో భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేసి ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

కొత్తపట్నం: త్రైత సిద్ధాంత భగవద్గీతతో లోకజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని త్రైత సిద్ధాంతం–ప్రబోధసేవా సమితి ఇందూజ్ఞాన వేదిక ఒంగోలు కమిటీ అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. మార్గశిర మాసం (ధనుర్మాసం)ను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి ఇందూజ్ఞాన వేదిక ఒంగోలు కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాల గురించి మంగళవారం కొత్తపట్నం మండలంలో వజ్జిరెడ్డిపాలెం, రాజుపాలెం, చిన్నపట్టపుపాలెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మార్గశిర మాసంలో శిరము అనగా తల అని, మార్గం అనగా దారి అని, తలలోకి దారి అనే విధానం ఉన్నతి అని ప్రతిఒక్కరూ తెలుకోవాలని అన్నారు. మార్గశిర మాసంలో భక్తి ప్రపత్తులతో ఉండాలన్నారు. దైవ భక్తితో గ్రంథ పఠనంతో జ్ఞానంలో ఉండాలని ప్రబోధించారు. కార్యక్రమంలో స్రవంతి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, నారాయణమ్మ, లక్ష్మి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా చిలకపాడు విద్యార్థులు



జేసీ చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

సంతనూతలపాడు: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో సంతనూతలపాడు మండలం చిలకపాడు హైస్కూల్ విద్యార్థులు మేఘన, సాహిత్య విజేతలుగా నిలిచారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జేసీ గోపాలకృష్ణ, డీఈఓ కిరణ్‌కుమార్ తదితరుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని హైస్కూల్ హెచ్ఎం పి.స్వప్నరాజు అభినందించారు.